సీతారాం ఏచూరికి ఘననివాళి

ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

కోటగిరి/ వినాయక్‌నగర్/శక్కర్‌నగర్/ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్ 13 : సీపీఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరని లోటు అని సీపీఐ మండల కార్యదర్శి విఠల్‌గౌడ్ అన్నారు. కోటగిరి బస్టాండ్ వద్ద ఏచూరి చిత్రపటానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నల్ల గంగాధర్, హన్మండ్లు, తోట సాయిలు, నల్ల సాయిలు పాల్గొన్నారు. జిల్లా కోర్టుహాలులో ఏచూరికి సీనియర్ న్యాయవాదులు నివాళులర్పించారు. జీవీ కృపాకర్‌రెడ్డి, జె.వెంకటేశ్వర్, వి. భాస్కర్, ఆర్‌ఎస్‌ఎల్ గౌడ్, పరుచూరి శ్రీధర్, పులి జైపాల్, శ్యాంబాబు పాల్గొన్నారు. సీపీఐఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి బోధన్ పట్టణ సీపీఎం నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐఎం నిజామాబాద్ జిల్లా మాజీ కార్యదర్శి మఠపతి గంగాధరప్ప, బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం ఏరియా కమిటీ కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్‌లో సీతారాం ఏచూరి చిత్రపటానికి సీపీఎం, సీఐటీయూ నాయకులు నివాళులు అర్పించారు.

నటేశ్వర శర్మకు..

నటేశ్వర శర్మకు నివాళులర్పిస్తున్న శ్రీపాదకళాపీఠం ప్రతినిధులు

సుభాష్‌నగర్, సెప్టెంబర్ 13 : సాహిత్య లోకంలో తనకంటూ ప్రత్యేకత తెచ్చుకున్న డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మకు శ్రీపాద కళాపీఠం ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులర్పించారు. నగరంలో వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీపాద కుమారశర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాహితీలో కానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గణపతి అశోకశర్మ, వీపీ చందన్‌రావు, చిరంజీవాచార్యులు, శ్రీపాద ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖలీల్‌వాడి/ కోటగిరి/ డిచ్‌పల్లి, సెప్టెంబర్ 13 : రెండో శనివారం మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. వినాయక్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ వీరేశం తెలిపారు. గోల్‌హనుమాన్, ఆర్య సమాజ్ రోడ్డు, పూలాంగ్, సామిల్‌రోడ్డు, కోటగల్లీ, పద్మనగర్ రోడ్డు నంబర్ 1, ఆర్‌ఆర్‌చౌరస్తా, పెద్దబజార్, శివాజీనగర్, జండాగల్లీ తదితర ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని వివరించారు. కోటగిరి, ఎత్తొండ పరిధిలోని గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, కోటగిరి ట్రాన్స్‌కో ఏఈ నాయిని కృష్ణ తెలిపారు.

ఈవ్‌టీజింగ్ చేస్తే సమాచారం ఇవ్వాలి

బాల్కొండ, సెప్టెంబర్ 13: ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలని సబ్‌డివిజన్ కానిస్టేబుళ్లు విఘ్నేశ్, సుమతి అన్నారు. మైనార్టీ హైస్కూల్, కాలేజీలో సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఈవ్‌టీజింగ్‌కు గురయ్యే వారు 87126 59795 లేదా 100కు డయల్ చేయాలన్నారు.

బాలుడు అదృశ్యం

బాల్కొండ, సెప్టెంబర్ 13: చిట్టాపూర్ గ్రామానికి చెందిన 7వ తరగతి విద్యార్థి కచ్చు రాకేశ్ అదృశ్యమైనట్లు ఎస్సై నరేశ్ శుక్రవారం తెలిపారు. గ్రామంలో ఈనెల 11న రాత్రి 7:30 గంటలకు గణపతి మండపానికి వెళ్లి తిరిగి రాలేదు. బాలుడి తల్లి కచ్చు భాను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ఆచూకీ తెలిస్తే 87126 59756, 87126 59860 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

కార్యవర్గం ఎన్నిక

భీమ్‌గల్, సెప్టెంబర్ 13: మండలంలోని సెకండరీ గ్రేడ్ టీచర్ల (ఎస్‌జీటీ) ఉపాధ్యాయ సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కన్వీనర్ ఎం.వెంకటరమణ, కోకన్వీనర్ గంగాప్రసాద్ శుక్రవారం తెలిపారు. అధ్యక్షుడిగా పుప్పాల నవీన్‌కుమార్(ఎంపీపీఎస్ బాబాపూర్), ప్రధాన కార్యదర్శిగా గట్ల హరీశ్‌కుమార్ (ఎంపీపీఎస్ లింగాపూర్), ఉపాధ్యక్షులుగా లింబగిరి వెంకటనర్సయ్య (ఎంపీపీఎస్ బిక్యానాయక్ తండా), సీహెచ్.ప్రదీప్ రాజు (ఎంపీపీఎస్ పల్లికొండ), కోశాధికారిగా ఆర్.ప్రదీప్ (ఎంపీపీఎస్ రూప్లాతండా), మహిళా అధ్యక్షురాలిగా లింబగిరి మంజుల (ఎంపీయూపీఎస్ రహత్‌నగర్), మహిళా కార్యదర్శిగా ఎం.శైలజ (ఎంపీపీఎస్ బాపూజీనగర్), సభ్యులుగా ఎం.దినేశ్ (ఎంపీపీఎస్ ముచ్కూర్), డి.వినోద్ (ఎంపీపీఎస్ గోన్‌గొప్పుల)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.

మానాలలో వైద్యశిబిరం

మోర్తాడ్, సెప్టెంబర్ 13: బాల్కొండ నియోజకవర్గంలోని పాత కమ్మర్‌పల్లి మండలం మానాలలో శుక్రవారం సిరిసిల్లా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్‌ను నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, సిరిసిల్లా కలెక్టర్, ఎస్పీ, అదనపు ఎస్పీ హాజరయ్యారు.

మండపాల వద్ద కొనసాగుతున్న పూజలు, అన్నదానాలు

కలెక్టరేట్‌లో పూజలు చేస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

లలితానగర్ మండపం వద్ద పూజల్లో పాల్గొన్న మహిళలు

నీలాలో గణేశ్ శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఏసీపీ శ్రీనివాస్

నమస్తే తెలంగాణ యంత్రాంగం, సెప్టెంబర్ 13 : జిల్లావ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మండపాల వద్ద ఏడో రోజు శుక్రవారం ప్రత్యేకపూజలు, హోమాలు, అన్నదానాలు కొనసాగాయి. నగరంలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు శుక్రవారం పూజలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్‌కుమార్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. నగరంలోని న్యాల్‌కల్ రోడ్డులో ఉన్న లలితానగర్ గణేశ్ మండపం వద్ద కుంకుమార్చన నిర్వహించగా.. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోచమ్మగల్లీలో 63 అడుగుల భారీ మట్టి వినాయకుడి విగ్రహం వద్ద ప్రతిరోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు రవితేజ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలగిరిరాజు తెలిపారు. కోటగిరిలో మూడు మండపాల వద్ద అన్నదానం చేశారు. ధర్పల్లి మండల కేంద్రంలోని గురడిరెడ్డి కాలనీలో ఉన్న మండపం వద్ద మాజీ ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మండప నిర్వాహకులు అన్నదానం చేశారు. త్రిమూర్తి గణేశ్ మండలి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. వర్ని మండలంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లును తహసీల్దార్ సాయిలు, ఎంపీడీవో వెంకటేశ్వర్ పరిశీలించారు. పాత వర్ని నంచి చెరువు కట్టకు వెళ్లే రోడ్డులో గుంతలను మొరంతో చదును చేయించారు.

ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనం

రెంజల్, సెప్టెంబర్ 13: మండలంలోని నీలా, కళ్యాపూర్ గ్రామాల్లో గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. నీలా గ్రామంలో గతంలో శాంతి భద్రలకు విఘాతం కలగడంతో ఈసారి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గాంధీ విగ్రహం వద్ద గణేశ్ శోభాయాత్రను బోధన్ ఏసీపీ శ్రీనివాస్, రూరల్ సీఐ నరేశ్ ప్రారంభించారు. అర్ధరాత్రి దాటాక నిమజ్జనం పూర్తయింది. బోధన్ ఏసీపీ శ్రీనివాస్ పర్యవేక్షణలో ముగ్గురు సీఐలు, ఐదుగురు ఎస్సైలు, 80 మంది ప్రత్యేక బలగాలతో భారీ బంబోబస్తు నిర్వహించారు. నీలాలో తెల్లవారు జామున గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది.

పాఠశాలలో పరిశుభ్రత పాటించాలి

దుబ్బపాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ మకరంద్

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 13 : నగరంలోని దుబ్బలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ మకరంద్ శుక్రవారం పరిశీలించారు. జిల్లాలో డెంగ్యూ కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పాఠశాలను శుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి సరికాదు

విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఏర్గట్ల, సెప్టెంబర్ 13: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సరికాదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజపూర్ణానందం అన్నారు. ఏర్గట్లలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అరికె పూడి గాంధీ ప్రెస్ మీట్ పెట్టి తన అనచరులతో కౌశిక్‌రెడ్డి ఇంటిపైకి వెళ్లి రాడ్లు, గుడ్లు, టమటాలతో దాడి చేయడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు జక్కని మధుసూదన్, సొసైటీ వైస్ చైర్మన్ సింగసారం గంగారాం, ఏర్గట్ల గ్రామశాఖ అధ్యక్షుడు దేవుడు నర్సయ్య, మాజీ సర్పంచులు పత్తిరెడ్డి ప్రకాశ్‌రెడ్డి, గద్దే గంగారాం, మాజీ ఉప సర్పంచ్ లోలపు అశోక్, మండలంలోని పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శన

మోపాల్‌లో జాబితాను ప్రదర్శిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది

కోటగిరి/ ఖలీల్‌వాడి/ జక్రాన్‌పల్లి/ మోర్తాడ్/బాల్కొండ, సెప్టెంబర్ 13 : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఓటరు ముసాయిదా జాబితాను పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం ప్రదర్శించారు. ప్రజలు ఓటరు జాబితాను పరిశీలించి, ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే ఈనెల 14 నుంచి 21వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈనెల 29న తుది ఓటరు జాబితా విడుదలవుతుందని వెల్లడించారు. కోటగిరిలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జాబితా ప్రదర్శించారు. జక్రాన్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సతీశ్‌కుమార్ జాబితాను అతికించారు. చందూర్, మోస్రాలో పంచాయతీ కార్యదర్శులు ప్రేమ్‌కుమార్, సీతారాం ఓటరు జాబితాను ప్రదర్శించారు. మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయాల్లో మండలంలోని అన్ని గ్రామాల ఓటరు జాబితాను శుక్రవారం నోటీసుబోర్డుపై ఎంపీడీవోలు తిరుమల, రాజశ్రీనివాస్ అతికించారు. జాబితాలో తప్పులుంటే సంబంధిత కార్యదర్శి వద్ద దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. బాల్కొండ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఓటరు జాబితాలను నోటీస్ బోర్డుపై అతికించినట్లు ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. కిసాన్‌నగర్‌లో నోటీసు బోర్డుపై అతికించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీవో గంగామోహన్, పంచాయతీ కార్యదర్శి రేణుక పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి

మోర్తాడ్/బాల్కొండ, సెప్టెంబర్ 13: గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రతిరోజూ నిర్వహించాలని ఎంపీడీవో రాజశ్రీనివాస్ సూచించారు. శుక్రవారం కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్ గ్రామంలో ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. అన్ని గ్రామాల్లో ప్రతి శుక్రవారం ఫ్రైడేడ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు ప్రజలకు జాగ్రత్తలు వివరించాలని సూచించారు. బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర్ గ్రామంలో ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నిల్వ నీటిని, చెత్తా చెదరాన్ని తొలగించారు. ఎంపీవో గంగామోహన్, పంచాయతీ కార్యదర్శి రేణుక, హెల్త్ సూపర్‌వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

మోర్తాడ్, సెప్టెంబర్ 13: బాల్కొండ నియోజకవర్గంలోని మానాల గ్రామ బీఆర్‌ఎస్ నాయకులకు శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై గురువారం దాడి జరిగిన నేపథ్యంతోపాటు, మానాలలో సిరిసిల్లా జిల్లా పోలీసులు హెల్త్ క్యాంపు నిర్వహించడంతో ఆగ్రామ బీఆర్‌ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

బోధన్, సెప్టెంబర్ 13: శక్కర్‌నగర్‌లో ఈనెల 15న వినాయకుల నిమజ్జనం సందర్భంగా శోభాయాత్ర రూట్, వినాయకులు నిమజ్జనం చేసే బావిని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. మున్సిపల్ ఏఈ శ్రీనివాస్‌కు, కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, మీర్ నజీర్ అలీ పాల్గొన్నారు.

కేజీబీవీకి విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు

ఏర్గట్ల, సెప్టెంబర్ 13: స్థానిక కేజీబీవీ నూతన భవనానికి స్థానిక గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు విద్యుత్ సౌకర్యాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఇటీవల కేజీబీవీ నూతన భవనంలోకి మారింది. తాత్కాలికంగా విద్యుత్ సౌకర్యం కల్పించారు. అదికూడా నిలిచిపోవడంతో డబుల్ బెడ్రూం కాలనీ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ సరఫరా చేశారు. రెండు నెలల్లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామని ట్రాన్స్‌కో ఏడీ హరిచంద్ నాయక్ తెలిపారని ఎస్‌వో, వీడీసీ సభ్యులు తెలిపారు. అప్పటి వరకు తాత్కాలికంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి

డిచ్‌పల్లి, సెప్టెంబర్ 13 : టీయూ పరిధిలో పీజీ ప్రవేశాలకు చేపట్టి వెరిఫికేషన్ ప్రక్రియ శుక్రవారం ముగిసింది. వెరిఫికేషన్ కోసం వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు తరలివచ్చారు. విద్యార్థుల సౌకర్యార్థం మాస్ కమ్యూనికేషన్ విభాగంతో పాటు పీడీఎస్‌యూ, ఏబీవీపీ, ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘాల నాయకులు హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసి సేవలందించారు. వెరిఫికేషన్ సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూశారు.

వరద బాధితులకు రూ.2 వేల కోట్లు విడుదల చేయాలి

వినతిపత్రాన్ని అందజేస్తున్న సీపీఐ నాయకులు

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 13 : ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో నష్టపోయిన వరద బాధితులకు కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు విడుదల చేయాలని సీపీఐ నాయకులు కోరారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. బాధిత కుటుంబాలకు 3 నెలల పాటు ఉచితంగా నిత్యావసర వస్తువులను అందజేయాలని, విద్యార్థుల ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలని, వరద బీభత్సంతో చనిపోయిన కుటుంబాలకు రూ. 10 లక్షల పరిహారం చెల్లించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో పి.సుధాకర్, ఓమయ్య, రాజన్న, అంజలి, సాయిలు, అలీ ఇమ్రాన్ పాల్గొన్నారు.

వేముల కాశాగౌడ్‌కు డాక్టరేట్

డిచ్‌పల్లి, సెప్టెంబర్ 13 : టీయూ ఎకనామిక్స్ విభాగం పరిశోధక విద్యార్థి వేముల కాశాగౌడ్ ప్రొఫెసర్ కె.రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో సహకార సంఘాల సమస్యలు, రాజన్న సిరిసిల్ల జిల్లా భవిష్యత్తు అవకాశాలు అంశంపై పరిశోధన జరిపారు. టీయూలో శుక్రవారం నిర్వహించిన మౌఖిక పరీక్షకు ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా ఉస్మానియా విశ్వవిద్యాలయ ఐసీఎస్‌ఎస్‌ఆర్ డైరెక్టర్, అర్థశాస్త్ర విభాగాధిపతి బి.సుధాకర్‌రెడ్డి హాజరై ప్రశ్నలు అడిగారు. పరిశోధక విద్యార్థి వేముల కాశాగౌడ్ ఉదాహరణలతో సమాధానాలు ఇవ్వడంతో సంతృప్తి వ్యక్తం చేసి, పీహెచ్‌డీ ప్రదానానికి ఆమోదం తెలిపారు. వైవా కార్యక్రమాన్ని బీవోఎస్ చైర్మన్ డాక్టర్ స్రవంతి సమన్వయం చేశారు. కార్యక్రమంలో ఆచార్య గంట చంద్రశేఖర్, డాక్టర్ పున్నయ్య, డాక్టర్ పాత నాగరాజు, డాక్టర్ స్వప్న, ఎకనామిక్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న నాయకులు, అధికారులు

బాల్కొండ,సెప్టెంబర్ 13: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ పాఠశాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రిన్సిపాల్ హైమావతి దేవిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భోజనశాల పక్కనే ఉన్న డ్రైనేజీ నీటిని పరిశీలించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు. అనంతరం స్థానిక మోడల్ స్కూల్, ప్రభుత్వ జడ్పీహెచ్‌ఎస్, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను నాయకులు సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి పార్టీ ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నిశాంత్ మహరాజ్, గ్రామపంచాయతీ కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి, నాయకులు మురళి, ఆత్మగౌరవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు.. ఉపాధ్యాయులకు పద్యాల పోటీలు

సారంగాపూర్, సెప్టెంబర్ 13 : రూరల్ మండలంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, ఉపాధ్యాయులకు పద్యాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమాలను నిర్వహించిన తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ వారె దస్తగిరి, నరేంద్రమూర్తి, పీడీ అనితను ఇన్‌చార్జి హెచ్‌ఎం అహల్య అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

భీమ్‌గల్, సెప్టెంబర్ 13: ఈనెల 14, 15 తేదీల్లో జేఎన్ స్టేడియం, హన్మకొండలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌కు భీమ్‌గల్ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి ఫైమన్ ఎంపికయ్యాడని ఎంఈవో స్వామి శుక్రవారం తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టులో పాల్గొంటాడని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ఫిజికల్ డైరెక్టర్ రమణ, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు లింబాద్రి, వినోద్, మురళి అభినందించారు.

పాఠశాలలో దంత వైద్యశిబిరం

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 13 : రూరల్ మండలంలోని జలాల్‌పూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో శీనూనాయక్ డెంటల్ దవాఖాన ఆధ్వర్యంలో శుక్రవారం దంత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థులకు డాక్టర్ శీనూ నాయక్ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది పరీక్షలు నిర్వహించి, మందులు, పేస్టులు అందజేశారు.

అధికారుల బాధ్యతల స్వీకరణ

కోటగిరి/ రుద్రూర్/ సిరికొండ/బోధన్ రూరల్/ నవీపేట/ ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్ 13 : కోటగిరి ఇన్‌చార్జి ఎంపీడీవోగా శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేసిన చందర్ నుంచి ఆయన చార్జి తీసుకున్నారు. రుద్రూర్ తహసీల్దార్‌గా తారాబాయి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు విధులు నిర్వర్తించిన వెంకటేశం నిజామాబాద్‌కు బదిలీ కాగా.. ఆయన స్థానంలో మెదక్ నుంచి తారాబాయి ఉద్యోగోన్నతిపై బాధ్యతలు చేపట్టారు. సిరికొండ ఎంపీడీవోగా కేఆర్.మనోహర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. కోటగిరి నుంచి వచ్చిన ఈయన.. ఇన్‌చార్జి ఎంపీడీవో తారాచంద్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అధికారులకు సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సాలూర తహసీల్దార్‌గా శశిభూషణ్ బాధ్యతలు స్వీకరించారు. నవీపేట తహసీల్దార్ వెంకటరమణ బాధ్యతలను స్వీకరించారు. ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన రత్నాకర్‌ను రాష్ట్ర మత్స్య శాఖ మాజీ డైరెక్టర్ భట్టు నరేందర్ సన్మానించారు.

సంక్షిప్తంగా..

- **పేద విద్యార్థులకు డ్రెస్‌ల వితరణ** - కోటగిరి, సెప్టెంబర్ 13 : కేంద్రంలోని మిర్జాపూర్ ప్రాథమిక పాఠశాలలోని తల్లిదండ్రులు లేని 28 మంది నిరుపేద విద్యార్థులకు ఆన్‌వాస్-హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం డ్రెస్‌లు వితరణ చేశారు. స్కూల్ తరపున దాతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శైలజ, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ శ్రీనివాసరావు, రమేశ్, పార్వతి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.
- **జామెట్రీ బాక్స్, నోట్‌బుక్‌ల పంపిణీ** - ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 13 : మోపాల్ మండలంలోని కంజర గ్రామ జడ్పీహెచ్‌ఎస్‌లో శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ -నిజామాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 90 జామెట్రీ బాక్సులు, 200 ఇంగ్లిష్ చూచిరాత నోట్‌బుక్‌లను శుక్రవారం అందజేసినట్లు హెచ్‌ఎం గోపాలాచారి తెలిపారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు గోపాలకృష్ణ, శ్రీనివాస్, రామ్మోహన్, శేఖర్, శ్రీనివాస్, రాజశేఖర్, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, అరుణశ్రీ, రాణి, కాంతి కిరణ్, భూమయ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.
- **పౌష్టికాహారం, వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన** - డిచ్‌పల్లి, సెప్టెంబర్ 13 : ధర్మారం(బీ), మెంట్రాజ్‌పల్లి, రాంపూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణమాసంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం, వ్యాధి నిరోధక టీకాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బుజ్జి, మమత పాల్గొన్నారు.
- **నీరు నిల్వ ఉండకుండా చూడాలి** - డిచ్‌పల్లి, సెప్టెంబర్ 13 : డిచ్‌పల్లి మండలం రాంపూర్ గ్రామంలో ఆరోగ్య విస్తీర్ణాధికారి శంకర్ డ్రైడే – ఫ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నీటి నిల్వలను తొలగించారు. ఆయన వెంట ఆరోగ్య కార్యకర్త స్వర్ణలత, ఆశకార్యకర్తలు స్వర్ణ, మమత, లలిత, హసీనా ఉన్నారు.
- **ఘన్‌పూర్‌లో రక్తదాన శిబిరం** - డిచ్‌పల్లి, సెప్టెంబర్ 13 : మండలంలోని ఘన్‌పూర్‌లో యువసేన యూత్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదానం శిబిరం నిర్వహించారు. 20 మంది యువకులు రక్తదానం చేయగా.. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ బూస ఆంజనేయులు రక్తదానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు వాసరి సాయినాథ్, హరీశ్, మహేశ్, రమణ, వెంకటేశ్, దిలీప్, ప్రశాంత్‌గౌడ్, రవి, కృష్ణతేజ, విజయ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.
- **బ్రోచర్ల ఆవిష్కరణ** - డిచ్‌పల్లి, సెప్టెంబర్ 13 : అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ ఆధ్వర్యంలో అఖిల భారత మహిళా విశ్వవిద్యాలయ బోధకుల కాన్ఫరెన్స్‌ను ఈనెల 21న ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు ఐసీఎస్‌ఎస్‌ఆర్ డైరెక్టర్ ఆచార్య సుధాకర్‌రెడ్డి తెలిపారు. అనంతరం బ్రోచర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్.ఆరతి, వాసంచంద్రశేఖర్, డాక్టర్ స్వప్న, డాక్టర్ స్రవంతి, డాక్టర్ పద్మ, డాక్టర్ రమ్య, డాక్టర్ నీలిమ, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.
- **ఓజోన్ పొరపై అవగాహన** - ధర్పల్లి, సెప్టెంబర్ 3 : మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓజోన్ పొర దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఓజోన్ పొర గురించి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.జ్యోతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభాకర్, రవిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, సంజీవ్, రాంచందర్, సరిత, నిహారిక, సరళ పాల్గొన్నారు.
- **మల్కాపూర్ తండా వీడీసీ ఎన్నిక** - సారంగాపూర్, సెప్టెంబర్ 13 : మండలంలోని మల్కాపూర్ తండా గ్రామాభివృద్ధి కమిటీని శుక్రవారం గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా బానోత్ రమేశ్‌నాయక్, ప్రధానకార్యదర్శిగా విస్లావత్ అరవింద్, కోశాధికారిగా బానోత్ గోపాల్ నాయక్, ఉపాధ్యక్షులుగా మెగావత్ సంతోష్, దేగావత్ సంతోష్, బానోత్ సుధాకర్, బానోత్ సంతోష్, రామావత్ ప్రకాశ్, మునావత్ వసంత్‌రావు తోపాటు సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం జగదాంబ మాత, సేవాలాల్ మహరాజ్ ఆలయ ప్రాంగణంలో సభ్యులు ప్రమాణం చేశారు.
- **సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ** - మోర్తాడ్/ఏర్గట్ల/ భీమ్‌గల్, సెప్టెంబర్ 13: మోర్తాడ్‌లో అదే గ్రామానికి చెందిన నలుగురికి రూ.1.53లక్షల విలువగల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల రాములు శుక్రవారం అందజేశారు. ఏర్గట్ల మండలంలోని తాళ్లరాంపూర్‌కు చెందిన తుమ్మల రాజుకు రూ.60 వేలు, లింగాల శ్రీనివాస్ గౌడ్‌కు రూ.18 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోమ దేవారెడ్డి అందజేశారు. భీమ్‌గల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు.
- **నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన** - భీమ్‌గల్, సెప్టెంబర్ 13: విగ్రహాల నిమజ్జనం కోసం చెరువును శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, చైర్ పర్సన్ కన్నె ప్రేమలతా సురేందర్ పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది పల్లికొండ శ్రీధర్, సున్నపు ఓంకార్ పాల్గొన్నారు.
- **మైక్‌సెట్ వితరణ**- భీమ్‌గల్, సెప్టెంబర్ 13: మండలంలోని చెంగల్ జడ్పీహెచ్‌ఎస్‌కు మైత్రి వనం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మైక్‌సెట్‌ను శుక్రవారం అందించారు. ఆసంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.
- **పాఠశాలలో విజ్ఞానమేళా** - భీమ్‌గల్, సెప్టెంబర్ 13: పట్టణంలోని శ్రీసరస్వతీ విద్యామందిర్ పాఠశాలలో శుక్రవారం గణిత విజ్ఞానమేళా నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించే మేళాలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల శిశు మందిర్ పాఠశాలల విద్యార్థులు పాల్గొననున్నాయి. సైన్స్, గణితం, వేదగణితం తదితర అంశాల్లో పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తారు. పాఠశాల అధ్యక్షుడు బసంత్‌రెడ్డి, ఇందూర్ విభాగ్ అకడమిక్ ఇన్‌చార్జి పక్కి శ్రీనివాస్, గౌరవ కమిటీ సభ్యులు గంగారాం, శ్రీధర్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram finance Ltd Armoor Branch, Dist. Nizamabad**, agreed to accord Loan to **Borrower: Kampelly Hema W/o. K.Nageswara Rao**, Aged 43 Yrs, Occ:Business, R/o.H.No.12-70, Venkateshwara Colony, Mamidipally, Armoor of Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Kampelly Hema & Kampelly Nageswara Rao** (Co-Borrowers/ Property holders). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the Schedule property.
Hence this notice.

SCHEDULE PROPERTY

Lay out plot No.5 inSurvey No.73/ఆ, in G.P.L.P. No.112/93-94, Date: 02.06.1994, admeasuring total site area: 54'-0" x 40'-0" = 2160.00 Sq.Fts or 240.00 Sq.Yards or 200.66 Sq.Mts, situated at Mamidipally Village of Armoor Mandal, Now merged in Municipality Armoor, Nizamabad District Mandal Parishad Armoor, District and Zilla Parishad Nizamabad, Regn.District Nizamabad and Registration Sub Dist Armoor. **Bounded as Below: North:** Land of Bachewala Rajeshwar **South:** 30'-0" Wide Road **East:** Plot No.6 **West:** Plot No.4
Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:98480 94409

సంక్షిప్తంగా..

- **క్రీడాదుస్తుల అందజేత**- మోర్తాడ్, సెప్టెంబర్ 13: ఈనెల 14, 15వ తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న 43వ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారిణులకు మానస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్రీడాదుస్తులను శుక్రవారం మోర్తాడ్‌లోని శిక్షణ శిబిరంలో అందజేశారు.
- **విద్యార్థినులకు అభినందన** - ముప్కాల్, సెప్టెంబర్ 13: ఉమ్మడి బాల్కొండ అంతర పాఠశాలల మండలస్థాయి క్రీడాపోటీల్లో పాల్గొన్న కేజీబీవీ విద్యార్థినులు మార్చ్‌ఫాస్ట్‌లో మొదటి బహుమతి, వంద మీటర్ల పరుగు పందెంలో రెండో బహుమతి, సాంస్కృతిక కార్యక్రమాల్లో బహుమతులు గెలుచుకోగా వారిని శుక్రవారం ఎంఈవో రాజేశ్వర్, అభినందించారు. ప్రత్యేకాధికారి వినోద, పీఈటీ ప్రమీల పాల్గొన్నారు.
- **పౌష్టికాహారంపై అవగాహన** - బోధన్ రూరల్, సెప్టెంబర్ 13: అమ్దాపూర్ గ్రామంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోపిలక్ష్మి అవగాహన కల్పించారు. ఏఎన్‌ఎం జ్యోతి సిబ్బంది పాల్గొన్నారు.
- **కౌమార దశపై..**- ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్13: పట్టణంలోని పెర్కిట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కౌమర దశపై శుక్రవారం అవగాహన కల్పించినట్లు హెచ్‌ఎం శ్రీనివాస్ తెలిపారు.
- **డ్రైనేజీల్లో దోమల మందు..** - ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్13: పట్టణంలోని జిరాయత్ నగర్, సంతోష్ నగర్ కాలనీల్లో రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు దోమల నివారణ చర్యలు చేపట్టినట్లు అధ్యక్షుడు ఖాందేశ్ శ్రీనివాస్ తెలిపారు. కాలనీవాసులు జాగ్రత్తలు పాటించాలన్నారు.
- **హుండీ ఆదాయం రూ. 86,653**- శక్కర్‌నగర్, సెప్టెంబర్ 13: బోధన్ పట్టణంలోని చక్రేశ్వర శివమందిరంలో హుండీలను శుక్రవారం లెక్కించారు. మూడు నెలల్లో హుండీల ద్వారా రూ. 86,653 నగదు వచ్చిందని ఈవో శ్రీరాం రవీందర్ గుప్తా తెలిపారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ కమల, ఈవో రాములు, ఆలయ పూజారులు, భక్తులు పాల్గొన్నారు.
- **కేజీబీవో ఎస్‌వోకు సన్మానం**- నవీపేట, సెప్టెంబర్ 13: మోకన్‌పల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రత్యేక అధికారిగా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన రాణిని శుక్రవారం ఉపాధ్యాయులు సన్మానించారు. ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ విక్రమ్‌గౌడ్ రాణి చేసిన సేవలకు గుర్తింపుగా సన్మానించారు.
- **ఉపాధ్యాయులకు ..**- ఎడపల్లి, సెప్టెంబర్ 13: బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులనుఏఆర్‌పీ క్యాంపు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. పాఠశాల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు ప్రమోషన్‌పై, మరో ఆరుగురు బదిలీపై వెళ్తున్నట్లు హెచ్‌ఎం తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన యువకులు వెంకట్, నర్సింహులు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు.
- **పంట నష్టం పరిశీలించాలి**- మాక్లూర్, సెప్టెంబర్ 13: మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మక్కజొన్న, వరి పంటలను పరిశీలించి నివేదికలను ఉన్నతాధికారులకు అందజేయాలని కోరుతూ తహసీల్దార్ శేఖర్‌కు ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. నాయకులు అబ్బయ్య, శివరాజ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.
- **కంటి సమస్యపై అవగాహన** - రెంజల్, సెప్టెంబర్ 13: కందకుర్తి జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు శుక్రవారం కంటి సమస్య రాకుండా పాటించాల్సిన జాగ్రతలను సాటాపూర్ లక్ష్మీప్రియ దవాఖాన వైద్యుడు శ్రీకాంత్ వివరించారు.
- **నేడు నవీపేటలో వైద్య శిబిరం**- నవీపేట, సెప్టెంబర్ 13: మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో శనివారం వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు దవాఖాన హెల్త్ సూపర్‌వైజర్ కిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గత నెల నుంచి ప్రతి రెండో శనివారం మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ శిబిరానికి ముగ్గురు ప్రత్యేక డాక్టర్లను నియమించిందని తెలిపారు. జనరల్ శస్త్ర నిపుణుడు కౌశిక్, ఈఎన్‌టీ వైద్యుడు అన్వేష్ కృష్ణ, మరో ప్రత్యేక వైద్యుడు అర్చన హాజరై పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.
- **కంటి వైద్య శిబిరం** – బోధన్ రూరల్, సెప్టెంబర్ 13: సాలూర మండలంలోని సాలంపాడ్ గ్రామంలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం, షుగర్ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ నేరెళ్ల సతీశ్ కంటి వైద్య శిబిరం నిర్వహించి మందులను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

PASSPORT LOST

I, KOTHI NARSA REDDY S/o. LAXMA REDDY R/o.H.No.2-13/2, Ramadugu Village, Mdl: Dharpally, Dist. Nizamabad. నా యొక్క పాస్‌పోర్ట్ నెం. E6407433 గలది. Ramadugu నుండి Nizamabad వెళ్ళేదారిలో మార్గమధ్యలో పోయినది. ఎవరికైన దొరికినచో సం|| 94400 07656

NTZ-340283

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ 4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.